నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
ఆదివారం | 17 మార్చి 2024 | పేజీలు 10



# మోగిన ఎన్నికల నగారా...

**అమలులోకి వచ్చిన ఎలక్షన్ కోడ్.. జిల్లాలో వేడెక్కిన ఎన్నికల వాతావరణం..**

**ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్...మే 13న పోలింగ్.. జూన్ 4న కౌంటింగ్**

**జూన్ 6న ముగియనున్న ఎన్నికల ప్రక్రియ...**

**ఉమ్మడి చిత్తూరు,తిరుపతి జిల్లాలో**

**14 శాసనసభ, రెండు పార్లమెంట్ నియోజకవర్గాలకు ఎన్నిక**

**తిరుపతి, మార్చి 16 మేజర్ న్యూస్**

2024 సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల నగారా మోగింది. కేంద్ర ఎన్నికల కమిషన్ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు మీడియా ముఖంగా ఎన్నికల నిర్వహణ వివరాలను వెల్లడించింది. దీంతో రాష్ట్రంలోని 25 పార్లమెంట్, 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకేసారి ఎన్నికలు జరగనున్నాయి. అందులో భాగంగా ఉమ్మడి తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో 14 శాసనసభ, రెండు పార్లమెంట్ నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. నాల్గవ విడతలో జరగనున్న ఎన్నికల ప్రక్రియకు ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. ఏప్రిల్ 25వ తేదీన నామినేషన్ల స్వీకరణ, 26న పరిశీలన, 29న ఉపసంహరణ కు అవకాశం కల్పించారు. మే 13వ తేదీన ఎన్నికల పోలింగ్ నిర్వహించి జూన్ 4న కౌంటింగ్ చేయనున్నారు. జూన్ 6వ తేదీన ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. ఇప్పటికే ఉమ్మడి తిరుపతి, చిత్తూరు జిల్లాలో ఎన్నికల వాతావరణం నెలకొంది. పార్టీ టికెట్లు ఖరారైన అభ్యర్థులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ

మిగతా 2లో






# చెక్‌పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



జిల్లా ఎస్పీగా కృష్ణ కాంత్ పటేల్ పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరును సమీక్షిస్తూ, వారిని అప్రమత్తం చేస్తూ, తిరుపతి జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ ప్రధాన లక్ష్యంగా జిల్లా ఎస్పీ గారు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు - 2024 సమీపిస్తున్న నేపథ్యంలో శనివారం నాడు జిల్లా సరిహద్దుల వద్ద క్రియాశీలకంగా పనిచేస్తున్న సురుటుపల్లి, అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి, సిబ్బంది యొక్క పనితీరును సమీక్షించారు. ప్రస్తుతం సిబ్బందికి అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల గురించి తెలుసుకున్నారు.

8లో..

## వైకాపా అరాచక పాలనకు అంతం

**చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి**

**గురజాల జగన్ మోహన్**




**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్**

ఎన్నికల కోడ్ అమలుతో రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ అరాచక పాలన అంతమైందని టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ తెలిపారు. శనివారం స్థానిక లక్ష్మీ నగర్ కాలనీ నందు గల జిజేఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి అభ్యర్థి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో విజయం సాధించిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం చేసింది ఏమీ లేదన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా మార్చారని ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో అరాచక పాలన సాగిందన్నారు. రాష్ట్ర ప్రజలు 2024లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని చూడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు అలాగే చిత్తూరు అభివృద్ధి కోసం తనను గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిసురేంద్ర కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర్లను దగా చేసిన టీడీపీకి రాజీనామా

**టీఎన్ టీయూసీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుబ్బారావు వెల్లడి**




తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్

రానున్న ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో 25 లక్షల ఓట్లు కలిగిన వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి సీట్లు కేటాయించకుండా దగా చేసిన టీడీపీ పార్టీకి స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్ర టీఎన్టీయూసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు వేములు సుబ్బారావు ప్రకటించారు. శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సూట్లాడారు. 1989 నుంచి తెలుగుదేశం పార్టీలో సేవలు చేస్తూ వడ్డెర సామాజిక వర్గానికి రాష్ట్రం

2లో..

## పారదర్శకంగా విధులు నిర్వహించండి

**రాజకీయపరమైన ఫోటోలు తొలగించండి...ఎఆర్వో, కమిషనర్ డా. జె అరుణ**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్**

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో నగర పాలక పరిధిలోని అధికారులు, ఉద్యోగులు తటస్థంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఎఆర్వో, కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో శనివారం సాయంత్రం కమిషనర్, ఎఆర్వో నగరపాలక పరిధిలోని అధికారులు, వార్డు కార్యదర్శులతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.

మిగతా 2లో

## నేటి తరానికి పొట్టిశ్రీరాములు ఆదర్శం

**జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**

ఆంధ్రుల కోసం అహర్నిశలు శ్రమించి తెలుగు వారి గుండెచప్పుడుగా నిలిచిన పొట్టి శ్రీరాములు త్యాగాలు ఎప్పుడు మరువలేని, నేటి తరం ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ తెలిపారు. పొట్టి శ్రీరాములు జయంతిని సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరా ములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జీవి తం నేటి తరానికి ఆదర్శప్రాయం కావాలని, ఆయన చేసిన త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో పది లంగా ఉంటుందని, సమాజం కోసం జన్మించిన వారి లో పొట్టి శ్రీరాములు అగ్రగణ్యుడని, తెలుగు రాష్ట్రాల్లో పేరు సంపాదించిన మహోన్నత వ్యక్తని, తెలుగు వారి గుండె చప్పుడు పొట్టి శ్రీరాములని తెలిపారు. మన అందరికి తెలుసు మొట్టమొదటి భాష ప్రయుక్త రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ తోనే ఏర్పడినందుకుఅందుకు కారణం

2లో..

## ఎన్నికల నియమ నిబంధనలు విధిగా పాటించాలి తహశీల్దార్ ఉదయభారతి

3లో..

## వాలంటీర్లపై చర్యలు తీసుకోవాలంటూ టీడీపీ నాయకుల వినతి

4లో..



మొదటిపేజీతరువాయి....

## పారదర్శకంగా విధులు నిర్వహించండి

ప్రభుత్వ కార్యాలయాలు, వార్డు సచివాలయాల్లో ఎలాంటి రాజకీయపరమైన, సంక్షేమ కార్యక్ర మా లకు సంబంధించి చిత్రాలు, పోస్టర్లు ఉండరా ద న్నారు. అన్ని వార్డుల పరిధిలో పూర్తిస్థాయిలో రా జకీయపరమైన బ్యానర్లు, పోస్టర్లు, తొలగించాలని, విగ్రహాలకు ముసుగులు వేయాలన్నారు. శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాల శిలాఫలకాలను మూ సి ఉంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, మైదా నాలు, బస్టాండ్లు, డివైడర్లు, ఇతర ప్రాంతాలు అన్నిటినీ పరిశీలించి ఎక్కడా ఎన్నికల నియమా వళి ఉల్లంఘన లేకుండా చూడాలన్నారు. వార్డుల్లో ఎక్కడ కొత్త పనులు చేపట్టరాదని స్పష్టం చేశారు. ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులు, వార్డు కార్యద ర్శుల ను ఆదేశించారు. సాయంత్రం కమిషనర్ మహిళా మార్ట్, నగరపాలక కార్యాలయంలోని బిల్లింగ్ కౌం టర్లను, అన్ని విభాగాలను పరిశీలించారు. నగదు చెల్లించే వారికి ఇచ్చే బిల్లులలో రాజకీయపరమైన ఫోటోలు లేకుండా చూడాలన్నారు. కార్యాల య ంలోని సంక్షేమ పోస్టర్లను, ఇతర చిత్రపటాలను తీయించారు. ఆవరణలోని విగ్రహాలకు ముసుగు వేయించారు. అధికారులు, ఉద్యోగులకు మార్గనిర్దే శం చేశారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, మే నేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, సీఎంఎం గోపి, ఇన్చార్జి ఎంహెచ్వో చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శనీయం

**పెంచల కిషోర్**

తిరుపతి ప్రతినిధి మేజర్ న్యూస్: అమరజీవి పొట్టి శ్రీరాములు వారి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం అని తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ అన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు అమరజీవి పొట్టి శ్రీరాములు వారి జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డి.ఆర్.ఓ హాజరై పొట్టి శ్రీరాములు గారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగఫలమే మన తెలుగు రాష్ట్రం అని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం, స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి భాస్కర్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ జయరాములు, బిసి సంక్షేమ శాఖ అధికారులు జ్యోత్స్న, బిసి హాస్టల్ వెల్ఫేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాళ్ళబూదుగూరు పంచాయతీలో

# పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్సీ కేఆర్‌జె భరత్



**శాంతిపురం మేజర్ న్యూస్...** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతున్నాయని అది ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ కె ఆర్ జె భ రత్ అన్నారు. శనివారం ఆయన శాంతీపురం మండలం రాళ్ళ బూదుగూరు పంచాయతీలో నూతన రైతుభరోసా కేం ద్రం, సీసీ రోడ్లు, ఓవర్ హెడ్ ట్యాంక్ లను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తేడాను జనం గమనించాలన్నారు. గతంలో ప్రభుత్వ నిధులను కేవలం కమిషన్ లు దండుకునేందుకు మా త్రమే వినియోగిస్తే ప్రస్తుతం జగనన్న ప్రభుత్వం పార దర్శకంగా పథకాలను అభివృద్ధిని ప్రజల ముంగిట చేర్చారన్నారు. ఈసారి జరిగే ఎన్నికలలో మీ యొక్క అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి కుప్పం నియోజకవర్గంలో నన్ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. జడ్పిటిసి శ్రీనివాసులు ఎంపీపీ వసుంధర కోదం డరెడ్డి, మండల కో ఆప్షన్ నిసార్,వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ దండ పాణి, సర్పంచ్ లక్ష్మి మురుగేశ్, ఉప సర్పంచ్ వెంకటరమణ, పార్టీ నాయకులు రమేష్, పలువురు వార్డు మెంబర్లు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన్ ను పునః ప్రారంభించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**నాయుడుపేట, మేజర్ న్యూస్...** నాయుడుపేట పట్టణంలో ఇటీవల పునరుద్ధరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని శనివారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు అందుబాటులో ఉండేందుకు నిరుపయోగంగా ఉన్న అంబేద్కర్ భవనాన్ని పునరుద్ధరించి, ప్రారంభించడం జరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కట్టకం దీపిక నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, వైసిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శివట్టూరు కిషోర్ యాదవ్,మొదలియార్



కార్పొరేషన్ డైరెక్టర్ కరీం భాయి చెంచయ్య, వైసీపీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదారత్న శ్రీ, మున్సిపల్ కౌన్సిలర్లు ధారా రవి, షేక్ షబ్బీర్, కావేరి పాకం అశోక్ కుమార్, పాలేటి నాగార్జున, సరిత, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చదలవాడ కుమార్, షేక్ జరీనా, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు చేవూరు చెంగయ్య, వైసిపి నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి, అన్నమేడు చంద్రారెడ్డి,పేట చంద్రారెడ్డి,పేర్నాటి రాహుల్, షేక్ రహంతుల్లా, సాదు మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ కేర్ సంబంధించిన వ్యాధులపై అవగాహన

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్... అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్. చంద్ర శేఖరన్ ఆధ్వర్యంలో మైక్రో బయాలజీ విభాగంచే "హెల్త్ కేర్ అసోసియేటెడ్ ఇన్ఫె క్షన్స్" అనే అంశంపై నిరంతర వైద్య విద్యా కార్య క్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి పాథాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఇం ద్రాణి పరిశీలకులుగా హాజరయ్యారు. ఆసుపత్రులలో ఇన్ఫెక్షన్ వ్యాప్తిని గుర్తించడానికి నివారించడానికి వున్న పద్ధతుల గురి ంచి, వ్యాధి కారక క్రిములను గుర్తించడానికి అధునాతన పద్ధ తులు గురించీ ఈ సదస్సులో చర్చించారు. చేతులను పరిశు భ్రం గా ఉంచుకోవడం ఆవశ్యకత గురించి , ఆంటీ బయా టిక్స్ విచక్షణ లేకుండా వాడడం వలన కలిగే ప్రమాదాల గురించి వివిధ రకాల "సూపర్ బగ్స్" గురించి విస్తృతంగా చ ర్చించారు. ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న రోగులకు రకరకాల ఇన్ఫెక్షన్ల గురించి, వాటి నివారణకు అందుబాటు లో వున్న మార్గదర్శకాలను వక్తలు వివరించారు. ఈ సదస్సు లో మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర్ కిరీటి, వైయస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, అకాడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత, మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ రవిప్రకాష్ , ప్రొఫెసర్ డాక్టర్ డి ఎస్ మూర్తి , మైక్రోబయాలజీ అసోసియేటెడ్ ప్రొఫెసర్ డాక్టర్ రాజ్య లక్ష్మి, డాక్టర్ శ్రీవాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ అనిత లావణ్య, యామిని, హిమబిందు, ప్రసన్న లక్ష్మి, విజయ్ హాజరై వివిధ అంశాలపై ప్రసంగించారు. స్విమ్స్ మైక్రోబయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామకృష్ణ అతిథిగా పాల్గొని "ఆంటీ బయాటిక్ స్టివార్డ్ షిప్" అనే అంశంపై ప్రసంగించారు



# సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం

**దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర సిఎస్ డా. కే.ఎస్ జవహర్ రెడ్డి**

**సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ వెలువడిన... వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి... అమలులోకి వస్తుంది : సిఈఓ ముఖేష్ కుమార్ మీనా**

**తిరుపతి ప్రతినిధి మేజర్ న్యూస్:** విజయవాడ నుండి శనివారం గ్రూప్– 1 పరీక్షలకు సంబంధించిన సూచ నలు, మోడల్ కోడ్ ఆఫ్ కండెక్ట్ పై సూచనలు, పట్టా, డికెటి మరియు ప్రభుత్వ భూములకు సంబంధించి భూ సేకరణ ఆర్ సమస్యలు, పీఆర్డీ, ఎన్ఆర్ఈజిఎ – కరువు మండలాల్లో వేజ్ జనరేషన్, తాగునీరు, ఆరోగ్యం, వైద్యం కుటుంబ సంక్షేమం, జనన మరణ నమోదు చట్టంపై సూ చనలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి గారు సమీక్ష నిర్వహించగా, సిఈఓ ముఖేష్ కుమార్ మీనా ఎన్నికల ప్రవర్తనా నియ మావళిపై అవగాహన కల్పించగా, తిరుపతి కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..సిఈఓ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల సంఘం ప్రకటించనున్నారు అని, ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందనీ, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పక్కా గా అమలు చేయాలనీ దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్డీసి మురళి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, డ్వామా పిడి శ్రీనివాస రావు, డిపిఎంఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

## మోగిన ఎన్నికల నగారా...

ఎన్నికల గ్రౌండ్ వర్క్ పూర్తి చేస్తున్నారు. వైసిపి తాజాగా 14 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయగా.. జన సేన టిడిపి బిజెపి కూటమి ఉమ్మడి జిల్లాలో మూడు అ సెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది.

**అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్...** శనివారం సాయంత్రం నుండే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎలక్షన్ షెడ్యూల్ రావడంతో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు కోడ్ వర్తిం చనుంది. రాజకీయం పార్టీల నాయకులు అధికారులు ఇక ఎన్నికల కోడ్ తప్పక పాటించాల్సిందే. కోడ్ ఉల్లంగిం చేవా రు ఎంతటి వారైనా ఎన్నికల కమిషన్ చర్యలకు బాధ్యులు కావాల్సిందే.

## నేటి తరానికి పొట్టిశ్రీరాములు ఆదర్శం

అమరజీవి పొట్టి శ్రీరాములుఅని, ఉద్యమంలో పాల్గొన్న ఎందరో మహానీయులను స్మరించుకుంటూ నేడు మనం అందరం అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామ న్నా రు. ఒక రాష్ట్రం ఏర్పడ్డం వెనుక ఆ తరువాత రాష్ట్రాన్ని అబి వృద్ధి పదములో తీసుకురావడానికి కృషి చేసిన ఎందరో మ హానుభావులను స్మరించుకోవడం మన బాధ్యతని గుర్తు చే శారు. వారి త్యాగ ఫలాలు మనకు, మన భావి తరాలకు త ప్పకుండా అందజేయడంలో పోలీస్ వారి పాత్ర కూడా ఎంతో ఉందిని, మనం సక్రమంగా పనిచేస్తూ రాజ్యాంగ బద్ద ంగా ఈ రాష్ట్ర అభివృద్దికి పాటు పడాలని, అందుకు ప్రతి ఒక్కరు ఎల్లవేళలా సందిగ్ధంగా ఉండాలన్నారు. సత్యా గ్రహంతో ఆంధ్రుల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగాన్ని, ప్రతి తెలుగు వారు గుర్తు పెట్టు కోవాలని, సమాజం కోసం, ప్రజల కోసం చేసే మంచి పని చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్ర మం లో అదనపు ఎస్పీలు పరిపాలన వెంకట్రావు, శాంతి భద్రత కులశేఖర్, నేర విభాగం విమల కుమారి, సాయుధ దళం శ్రీనివాసరావు, ఏవో కిషోర్ కుమార్, డిఎస్పీలు భాస్కర్ రెడ్డి ఎస్బి, నరసప్ప, డి.సి.ఆర్.బి రవీంద్రారెడ్డి, ఎఆర్, రమణ య్య, చిరంజీవి హెూంగార్డ్స్, ఎస్బి సిఐ శ్రీనివాసులు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ ఎస్ఐలు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెర్లను దగా చేసిన టీడీపీకి రాజీనామా

జేఏసీ చైర్మన్గా, రాష్ట్ర టీఎన్టీయూసీ అధికార ప్రతినిధిగా పార్టీ కోసం నిరంతరం కృషి చేయడం జరిగిందన్నారు. 1994 నుంచి వడ్డెర సామాజిక వర్గంకు సముచిత స్థానం కల్పించి వారి అభ్యున్నతికి. కృషి చేస్తానని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు వడ్డెర్లకు హామీలు ఇవ్వడం జరిగిం దన్నారు. ప్రతి సారి హామీలు ఇచ్చినా తర్వాత వాటిని పూర్తి గా విస్మరించి మోసం చేయడం జరిగిందన్నారు. వడ్డెర సామాజిక వర్గ నేతలతో అనేక సార్లు చర్చించి చంద్రబాబు ఇచ్చిన హామీలు వాటిని నెరవేర్చలేదన్నారు. కుప్పంలో ఆర ంభమైన యువగళం సభలో సైతం వడ్డెర్లకు రాజకీయ ప్రా ధాన్యత కల్పించి వారి ఎదుగుదలకు కృషి చేస్తామని చం ద్రబాబు తనయుడు నారా లోకేష్ మాట ఇవ్వడం జరిగిం ద న్నారు. జైహెూ బీసీ సందర్భంగా కూడా హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఈనేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఎక్కడా ఒక ఎమ్మెల్యే, ఎంపీ స్థానాన్ని కూడా వడ్డెర వర్గానికి ఇవ్వకుండా మోసం చేశారని ఆవేధన వ్యక్తం చే శారు. ఎన్నికల్లో టీడీపీ నేతలు క్యాస్ట్, క్యాష్ అనే నినా దంతో ముందుకెళుతూ వడ్డెర్లను మోసం చేసి వారి రాజ కీయ ఎదుగుదలకు మరో మారు మోకా లొడ్డి ద్రోహం చేశా రని విమర్శించారు. రాజ్యాంగ పరంగా తన జాతికి అవకా శాలు కల్పించకుండా మోసం చేసిన టీడీపీ పార్టీకి దూర మవుతూ రాష్ట్ర టీఎన్టీయూసీ అధికార ప్రతినిధి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో పూజారి విజయకుమార్, రాజు రెడ్డప్ప, తమ్మిశెట్టి రమణ విజయ్ శ్రీనివాస్ పాల్గొన్నా రు.

## సచివాలయాలు తనిఖీ

సోమల,మేజర్ న్యూస్:సోమల ఎంపీడీవో నారాయణ మం డలంలోని అన్నెమ్మ గారి పల్లి, పెద్ద ఉప్పరపల్లి, ఆవులపల్లి, వలిగట్ల, తమ్మి నాయుని పల్లి, కామిరెడ్డి వారి పల్లి, కం దూరు పంచాయితీ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన సచి వాలయ సిబ్బందికి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన కా రణంగా పలు సూచనలను అందజేశారు. సచివాలయాలకు ఉన్న ప్రారంభోత్సవ బ్యానర్లు తొలగించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి లక్ష్మీదేవి సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్వేటినగరం చెందిన చైతన్య శోభ వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం, శనివారం భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం రుయా హాస్పిటల్ వద్దనున్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి బిజెపి నాయకులు పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహములో పాల్గొని జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. స్వతంత్రం అనంతరం భాష ప్రయుక్త రాష్ట్రం కోసం ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉన్న ఆంధ్రావనికి ప్రత్యేక రాష్ట్రం కావాలని డిమాండ్ చేస్తూ 48 రోజుల పాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి ఆశువులు బాసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆ మహనీయుడు ప్రాణ త్యాగ ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిం దని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కేఎన్ రాజా, పొన్నాల జేజిరెడ్డి, రెడ్డి కుమార్, కొండే చెంగారెడ్డి, టి.సుబ్రహ్మణ్యం రెడ్డి, శాంబోల హరినాథ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# పోలీసులకు ఉచితంగా వైద్య సేవలు



పరీక్షలు చేస్తున్న వైద్యులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్ యూనిట్ డాక్టర్ మాధురి ఆధ్వర్యంలో పోలీసులు ఆరోగ్య పరిరక్షణ కోసం డాక్టర్ కేర్ హోమియోపతి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పోలీస్ పెరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం క్యాంపును శనివారం జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్థంగా ప్రజల కోసం అహర్నిశలు జిల్లా పోలీసులు పని చేస్తున్నారు. అదే సమయంలో తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఈ హోమియోపతి వైద్య శిబిరం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీసులకు ఉచితంగా వైద్య సేవలు అందించడానికి డాక్టర్ కేర్ హోమియోపతి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ముందుకొచ్చి ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయుటకు చొరవ తీసుకున్న పోలీస్ యూనిట్ డాక్టర్ మాధురి, డాక్టర్ కేర్ హోమియోపతి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ ఏ.ఎం.రెడ్డిలను జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ కేర్ హోమియోపతి తిరుపతి బ్రాంచ్ నుంచి డాక్టర్ అఫ్జల్, మేనేజర్ అనిల్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని సుమారు 300 మంది జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కులశేఖర్ శాంతి భద్రతలు, రాజేంద్ర సెబ్, శ్రీనివాసరావు ఏఆర్, డీఎస్పీలు భాస్కర్ రెడ్డి ఎస్బి, రవీంద్రారెడ్డి ఏఆర్, రమణయ్య ఏఆర్, ఎస్బి సిఐ శ్రీనివాసులు, సిఐలు ఆర్ఐలు ఎస్ఐలు ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జెసిని కలిసిన కమిషనర్



జేసికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న కమిషనర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ధ్యాన చంద్రను శనివారం ఆయన కార్యాలయంలో కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు రాజకీయ ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:**తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శని వారం ఉదయం విఐపీ విరామ సమయంలో ప్రముఖ సినీ నిర్మాత అశ్విని దత్, కంచి పీఠాదిపతి విజయేంద్ర సరస్వతి, సంగీత దర్శకుడు తమన్, ప్రముఖ కథానాయకుడు అశ్విన్ బాబు, ప్రముఖ సినీ నేపథ్య రచయిత కోన రఘుపతి, తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు వేర్వేరుగా శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయ కుల మండపంలో వేదపండితులు వేదాశీర్వ చనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## హోంగార్డుల సంక్షేమానికి పెద్దపీట

### 6 మంది హోంగార్డుల వైద్య ఖర్చులకు 29,994 మంజూరు : జిల్లా ఎస్పీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**హోంగార్డుల సేవలను గుర్తించి వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ జిల్లాలోని ఆరు మంది హోంగార్డుల వైద్య ఖర్చులకు నిమిత్తం హోంగార్డు వెల్ఫేర్ ఫండ్ నుంచి 29,994 రూపాయలను జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ మంజూరు చేస్తూ వారికి అండగా నిలిచారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాల యంలో జయప్రకాష్, వెంకటయ్య, నందకుమార్, మోహన్ కుమార్, రమాదేవి 6 మంది హోంగార్డులకు ఒక్కొక్కరికి 4,999/- రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. అనునిత్యం కింది స్థాయిలో విధులు నిర్వర్తించే హోంగార్డుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తూ ఎల్లప్పుడు వారికి అండగా ఉంటానని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ భరో సానిచ్చారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ డిఎస్పి చిరంజీవి, హోం గార్డుల ఏఆర్ఎస్ఐ, హెచ్ 1 క్లర్క్ అనుదీప్, వెల్ఫేర్ చార్లెస్ బాబు, హోంగార్డులు పాల్గొన్నారు.



హోంగార్డులకు చెక్కులను అందచేస్తున్న ఎస్పీ

## టిడిపి కండువా కప్పుకున్న వైకాపా కార్పొరేటర్



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్ :**చిత్తూరు నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చిత్తూరు నగరం లోని సానిక 43వ వార్డు వైఎస్సార్సీపీ కార్పొరేటర్ నుతన్ ప్రసాద్ తో పాటు,50వ డివిజన్ కు చెందిన సుమారు 400 కుటుంబాలకు పైగా వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల అభ్యర్థి గురజాల జగన్ మోహన్ పార్టీ పెద్దల సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు, ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి కేవలం తెదేపా ప్రభుత్వం చేసిందే తప్ప వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేసిందేమి లేదని, ఈ కారణంగానే నియోజకవర్గంతో పాటు రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు నియోజ కవర్గంలో గురజాల జగన్ మోహన్ చిత్తూరు ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం అని తెలిపారు.

## టాస్క్ ఫోర్స్‌లో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



నివాళులు అర్పిస్తున్న టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి, మాట్లాడుతూ రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని కొనియాడారు. తన ప్రాణాలను కూడా లెక్క చేయకుండా, ఆమరణ నిరాహారదీక్ష చేసి భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ డిఎస్పీ చెంచుబాబు, ఆర్ ఐ సురేష్ కుమార్, సీఐలు శ్రీనివాసులు, సురేష్, ఆర్ ఎస్ ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

### జాతీయస్థాయి క్రీడా పోటీలకు

## వెదురుకుప్పం విద్యార్థి ఎంపిక

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**జాతీయస్థాయిలో జరిగే సాఫ్ట్బాల్ సబ్ జూనియర్ క్రీడా పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు శనివారం తెలిపారు. శుక్రవారం అనంతపురం జిల్లా ఆర్డిటి స్టేడియంలో నిర్వహించిన సాఫ్ట్బాల్ సబ్ జూనియర్ ఎంపిక పోటీల్లో చిత్తూరు జిల్లా నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వెదురుకుప్పం పాఠశాల విద్యార్థిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. జాతీయస్థాయి క్రీడలకు ఎన్నికైన క్రీడాకారిణి ఉమా మార్చి 29 నుండి ఏప్రిల్ 3 తేదీ వరకు మహారాష్ట్రలోని ఔరంగాబాద్ పట్టణంలో జరిగే జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటుందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. జాతీయస్థాయి పోటీలకు ఎన్నికైన పాఠశాల క్రీడాకారిణి ఉమా మరియు పిడి రమేష్ లను ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.



విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

# ఎన్నికల నియమ నిబంధనలు విధిగా పాటించాలి : తహశీల్దార్ ఉదయభారతి



మాట్లాడుతున్న తహశీల్దార్ శాంతి

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**వరదయ్యపాలెం తహశీల్దార్ ఉదయభారతి, ఇంచార్జి ఎంపీడీఓ అనసూయలు డిప్యూటీ తహశీల్దార్ శాంతి, ఆర్ఐ వేణుగోపాల్, సమక్షంలో పంచాయతీ కార్యదర్శులు,విఆర్ఓ,విఆర్ఏ లతో,ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరం నందు సమావేశం నిర్వహించారు. ఈ క్రింది సూచనలు తెలియజేశారు. ఎన్నికల నియమవలిని ఖచ్చితంగా అమలు పరచాలి. విధులు-బాధ్యతలు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు. సో షల్ మీడియా వేగవంతంగా ఉంది, వాటి ద్వారా వెంట వెంటనే సమాచారం అందుతుంది కాబట్టి, అప్రమత్తంగా ఉండా లి. స్వాతంత్ర సమర యోధులు ఫోటో లు మినహా ఏ ఒక్క రాజ కీయ నాయకులు ఫో టో లు లేకు ండా జాగ్రత్త పడాలి. విఆర్ఓ, విఆర్ఏ ,పంచాయతీ కార్యదర్శులు సమన్వయముతో వ్యవహరించాలి. వాలంటీర్ లను ఏ చిన్న విషయంలో కూడా ఉప యోగించ రాదు. రాజకీయ నాయకుల పట్ల జాగ్రత్తలు వహించాలి. తాయిలాలు అందజేయకుండ చూసుకో వాలి. 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి. రాజకీయ నాయకులతో కలసి తిరగడం కానీ, విందు, వినో దాల లో పాల్గొనకూడదు. జిల్లా ఉన్నత అధికారులు సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు తెలియజేస్తానని, మీ మీ పరిధిలో అప్రమత్తంగా ఉండాలి అని పదే పదే తెలియజేశారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యా లయాల్లో రాజకీయ సమావేశాలకు తావు లేకుండా చూసుకో వా లి. మండలం నుండి ఎలాంటి రిమార్కు లేకుండా వి ధులు నిర్వహించాలని కోరారు. ఎన్నికల నిబంధనలు మే రకు రాజకీయ నాయకులు విగ్రహాలుకు ముసుగులు వే యాలి. శిలాఫలకాలందు రాజకీయ నాయకులు బొ మ్మలు కనబడకుండ జాగ్రత్తలు చేపట్టండి. విద్యుత్ స్థంబాలకు ఏదైనా రాజకీయ నాయకులు బొమ్మలు, జెండాలు, ఫ్లెక్సీలు లేకుండా చూసుకో వా లి. బహిరంగంగ గోడలపై రాజకీయ వ్రాతలు లేకుండా చూసుకోవా లి. ఎన్నికల నిబంధనలు అమలు సమయంలో సంక్షేమ పథకాలు(పింఛను వగైరా)పంపిణీ సమయంలో వాలంటీర్ లు లేకుండా చూసుకోవాలి అని తెలిపారు.

## ఆరోగ్య సంరక్షణలో అగ్రగామి ఆయుర్వేదం

### డా.రవికుమార్



వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**ఆయుర్వేదం జీవనశైలి సహజమైన రోగనిరోధక శక్తిని పెంచడంపై దృష్టి పెడుతుందని, ఆరోగ్య సంరక్షణలో ఆయుర్వేదం అగ్రగామిగా నిలుస్తుందని రవి ఆయుర్వేద హాస్పిటల్ పంచకర్మ స్పెషలిస్ట్ డాక్టర్ రవికుమార్ తెలిపారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్ 3 ఆధ్వర్యంలో కుంట్రపాకంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా శనివారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆయుర్వేదం పై అవగాహన కల్పించి ఉచిత మందుల పంపిణీ తో పాటు ఆరోగ్య సూత్రాలు, వాటి గురించి అవగాహన, నిత్యజీవితంలో అనుసరించడం ద్వారా కలిగే ఉపయోగాలు, వ్యాధుల నివారణ తదితర అంశాలపై రవి ఆయుర్వేద హాస్పిటల్ పంచకర్మ స్పెషలిస్ట్ డాక్టర్ రవికుమార్ క్షార సూత్రా స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీజ్యోస్న తెలియజేశారు. భారతదేశంలో ఉద్భవించిన 5 వేల సంవత్సరాల నాటి వైద్య విధానం అనేక జీవితాలను మార్చే ప్రయోజనాలను కలిగి ఉందన్నారు. సరైన నిద్ర, వ్యాధులలో సగం నయం చేస్తుందని, మనిషికి ఆహారం ఎంత ముఖ్యమో, తగినంత నిద్ర కూడా అంతే ముఖ్యమని, ఆరోగ్యవంతుడు రోజుకి కనీసం ఆరు గంటలు నిద్రపోవాలని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 100 కి పైగా గ్రామస్థులు వైద్య పరీక్షలు చేయించుకుని ద్వారా లబ్ధి పొందారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారిని డా.నీరజ, సర్పంచ్ శుభాపద్మనాభం రెడ్డి, సెక్రటరీ మురళి, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ


పరీక్షా సామాగ్రిని అందచేస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటినగరం మండలం డియం పురం పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు కేశవులు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు శాతం ఫలితాలు సాధించాలని విద్యార్థిని విద్యార్థులు సూచించారు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయిని, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ద్వారా సేవా శిబిరాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**శ్రీపద్మావతి విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్ యూనిట్ 21 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కేఆర్ పద్మ ఆధ్వర్యంలో వేమూరులో వారం రోజులు పాటు ప్రత్యేక సేవా శిబిరంలో న్యాయ విభాగపు విద్యార్థులతో సేవా కార్యక్రమాలు చేపట్టారు. 11న వేమూరు గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ సోషియో ఎకనమిక్ సర్వే నిర్వహించారు. 12న అయ్యప్ప నాయుడు అధ్వర్యంలో వెర్మి కంపోస్ట్ ప్రాముఖ్యత విష్టతను తెలుసుకుని, జీవామృతం తయారీ విధానం మొక్కలకు ఎలా ఉపయోగం గురించి తెలిపారు.

# వాలంటీర్లపై చర్యలు తీసుకోవాలంటూ టీడీపీ నాయకుల వినతి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**చిత్తూరు జిల్లాలో వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చిత్తూరు టీడీపీ నాయకులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, చీఫ్ సెక్రటరీ వారికి విన్నవించారు. ఈసందర్భంగా శనివారం చిత్తూరు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో వాలంటీర్లు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు కన్నా తీవ్రంగా పనిచేస్తున్నారన్నారు. అదేవిధంగా సచివాలయ సిబ్బంది కూడా ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయమని చెప్పి స్థానిక అభ్యర్థులు గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మరి వాలంటీర్లు అయితే జగన్ సర్కారు గనుక రాకపోతే మీకు అందుతున్న పథకాలన్నీ కూడా రద్దయిపోతాయని చెప్పి ఓటర్లను భయభ్రాంతులను గురి చేస్తున్నారు. అభ్యర్థులతో కలిసి వాలంటీర్లు గడపగడపకి వెళ్లి కరపత్రాలు కూడా అందిస్తున్నారు. వీళ్ళు ఎన్నికల పైన తీవ్ర ప్రభావం చూపుతున్నారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్స్ నిర్వహించడంలో వీళ్లు అటంకి గా తయారవుతారు. ఎన్నికల కమిషన్ తక్షణం జోక్యం చేసుకొని ఎవరైతే వాలంటీర్లు మరియు సచివాలయం సిబ్బంది మరియు వెలుగు సిబ్బంది ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారో వాళ్లపైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా చిత్తూరు మున్సిపల్ కమిషనర్ క్రమశిక్షణ కలిగిన వైసీపీ కార్యకర్తలాగా పనిచేస్తూ... వాలంటీర్లను, వెలుగు సిబ్బందిని ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి అనుమతిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్‌గా వీరే కొనసాగితే ఎన్నికలు సజావుగా జరగదు. ప్రజలకి ఈ అధికారిక పూర్తి విశ్వాసం లేదు తక్షణమే బదిలీ చేయాలని కూడా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్స్ జిల్లా అధ్యక్షుడు మే, పట్టణ చిత్తూరు రూరల్ టిడిపి సెక్రెటరీ బాలకృష్ణ నాయుడు, తాళంబెడ్ టిడిపి అధ్యక్షుడు మని పాల్గొన్నారు.

# జగనన్నతో నిరుపేదలకు సొంతింటి కల సాకారం

### 10 పంచాయతీల్లో 360 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ


ఇంటిపట్టాలను పంపిణీ చేస్తున్న చెవిరెడ్డి ద్యానేష్ రెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:**జగనన్నతో నిరుపేదలకు సొంతింటి కల సహకారమైందని ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తమ్ముడు కుమారుడు చెవిరెడ్డి ద్యానేష్ రెడ్డి అన్నారు. శనివారం జడ్పిటిసి ఢిల్లీ భాను కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి లతో కలసి మండలంలోని 10 పంచాయతీల్లో 360 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుప్పల్లి 39, గంగిరెడ్డిపల్లి 29, కెకెవీ పురం 36, సి రామాపురం 70, సి కాలేపల్లి 27, నడవలూరు 56, కమ్మపల్లి 21, కుప్పం బాదూరు 15, నెన్నూరు 54, నెత్త కుప్పం 13 మందికి పట్టాలను అందించినట్లు చెప్పారు. తాసిల్దార్ ఉషారాణి, డివిజన్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ మంజుల, వైఎస్ఆర్సిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి, సిద్ధారెడ్డి, యశ్వంత్, భాస్కర్, వీఆర్వో బాబుఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గోవింద సంకీర్తనలతో మారుమ్రోగిన తిరునగరం


రంగస్థలి కళాకారులు సంకీర్తన చేస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో అడుగడుగునా భక్తిభావనాతో నిత్య గోవిందా నామ స్మరణ వినిపిస్తుంది. రాయలసీమ రంగస్థలి కళాకారులు ప్రతి శనివారం నగర సంకీర్తన చేయాలని సంకల్పించారు. ఈ క్రమంలో శనివారం వేకువజామున స్నానమాచరించి గోవింద నామాలు ధరించి గోవింద నామ సంకీర్తనలు చేస్తూ గోవిందరాజ స్వామి ఆలయ మదవిధుల్లో మంగళ వాయిద్యాలు నడుమ పర్యటించారు. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన తిరు పతిలో భగవంతుని సంకీర్తన చేయడం లేదా భజన చేయడం ఎంతో పుణ్యాన్ని ఇస్తుందన్నారు. తిరుపతి లాంటి పుణ్యక్షేత్రంలో పుట్టడం లేదా జీవించడం ఎన్నో జన్మల పుణ్య ఫలం అని పేర్కొన్నారు. సంకీర్తనల ద్వారా ప్రజలలో తిరుపతికి విచ్చేసే భక్తులలో కనువిప్పు తీసుకు రావాలని గోవింద నామస్మరణను పటిస్తున్నామని తెలిపారు. అనంతరం పాదచారులకు, భక్తులకు ప్రసాదాలను విక్రమ్ స్వామి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రంగస్థలం కళా కారులు ఎన్ రాజా, జేజిరెడ్డి, సుబ్రహ్మణ్యం, కే వాసు, రెడ్డి కుమార్, తిరుపాలాచారి, నరసింహారెడ్డి, శాంబోల హరినాథ్, చెంగారెడ్డి, వెంకటరామయ్య, ధనంజయ రెడ్డి, కృష్ణమూర్తి రెడ్డి, ప్రభాకర్ నాయుడు, విజయసింహా రెడ్డి కళాకారులు భక్తులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి విస్తృత పర్యటన

**కల్లూరు, మేజర్‌న్యూస్:**పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలంలో దిగుపోకల వారి పల్లి తదితర గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి విస్తృతంగా పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టో అంశాలతో కూడిన కరపత్రాలను ప్రతి ఇంటికి అందించడం జరిగింది. పెద్ద ఎత్తున మహిళలు హాజరై పలు గ్రామాల్లో హారతులు పట్టి గ్రామాల్లోకి స్వాగతం పలికారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ప్రజలను కోరారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలతోని రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రామనాథం నాయుడు, కృష్ణమ నాయుడు, ధనుంజయ నాయుడు, మోహన్, భాస్కర్, పాల్గొన్నారు.

## సచివాలయ ఆర్‌బికె ప్రారంభోత్సవం


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**తొట్టంబేడు మండలం, కాసరం గ్రామం నూతన సచివాలయం మరియు కేంద్రం అలాగే చియ్యవరంలో నూతన సచివాలయం కేంద్రమును ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీ వాణీ రెడ్డి.మండల అధ్యక్షుడు ఉన్నం వా సు నాయుడు, ఎంపీపీ నిర్మలమ్మ, కోవి చంద్రయ్య నాయుడు, ఢిల్లీ బాబు, ప్రభాకర్, సురేష్ రెడ్డి, మధు రెడ్డి, రాఘవులు, రఘునాథరెడ్డి, అలంకారం, సురేష్, సర్పంచ్ సుబ్రహ్మణ్యం, వైస్ సర్పంచ్ వాసు, మునికృష్ణ, దేవేంద్ర, పెంచలయ్య, సీతయ్య,వేమాలయ, చైర్మన్ మణి నాయుడు, వెంకటరమణారెడ్డి,శంకరయ్య, గురు మూర్తి ,పాపయ్య, గౌస్ బాషా, బాబూజీ, ప్రసాద్, భాస్కర్ రెడ్డి, వెంకీ, గంగాధరం,రాజేంద్ర, సుబ్బు, పెంచలయ్య మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**వాకాడు, మేజర్‌న్యూస్:**ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 123 జయంతి సందర్భంగావాకాడు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శనివారం పొట్టి శ్రీరాములు పటానికి పలువురు ప్రజా ప్రతినిధులు,అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వాకాడు సొసైటీ అధ్యక్షులు,వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కొదవలూరు దామోదర్ రెడ్డి, జడ్పిటిసిసభ్యులు రౌతు రామకృష్ణులు మాట్లాడుతూ తెలుగు ప్రజలకోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన మహానుభావులు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆంధ్ర అవతరణ కోసం అసువులు బాసిన తెలుగు వారి ముద్దు బిడ్డ అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తోట గోపీ నాథ్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షేక్ ఇలియాస్ కుటుంబానికి ఆర్థిక చేయూత

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**జిల్లా పరిధిలోని తడ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా షేక్ ఇలియాస్ విధులు నిర్వహిస్తూ ఫిబ్రవరి 14న అనారోగ్యంతో విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయారు. హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలుస్తూ పోలీసు సంక్షేమ నిధి నుంచి ఐఆర్ ఫండ్ లక్ష, ఫ్లాగ్ ఫండ్ నుంచి 25 వేల రూపాయలను జిల్లా ఎస్పీ మంజూరు చేస్తూ వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ షేక్ ఇలియాస్ భార్య షేక్ గౌస్ ఉన్నిసా బేగంకి 1,25,000 చెక్కులను జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అందజేశారు. అలాగే కారుణ్య నియామకాల ద్వారా వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వం నుంచి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన వెంకట్రావు, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఇలియాస్ కుటుంబ సభ్యులు ఉన్నారు.


చెక్కును అందచేస్తున్న ఎస్పీ

# ఎలక్ట్రానిక్ వాచీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదు

## - ఏపీపీఎస్సీ గ్రూప్- 1 పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి: జిల్లా రెవెన్యూ అధికారి

**తిరుపతి ప్రతినిధి మేజర్‌న్యూస్:** మార్చి 17తేదీన (నేడు) నిర్వహించనున్న ఏపీపీఎస్సీ గ్రూప్– 1 పరీక్ష కోసం ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయడం జరిగిందని పరీక్ష నిర్వహణకు సిసి కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని, ఎలక్ట్రానిక్ వాచీలు, గ్యాడ్జెట్స్ అనుమతి లేదని జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రూప్ –1 పరీక్షలు ఉ. 10 గంటల నుంచి మ. 12: గంటల వరకు పేపర్ –1, మ. 2 గం.ల నుండి సాయంత్రం 4. గం. ల వరకు పేపర్ –2 పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పేపర్ –1 పరీక్ష కొరకు ఉదయం 9 గంటల నుంచి 9.45 గంటల వరకు, పేపర్ –2 పరీక్ష కొరకు మధ్యాహ్నం 1 గంట నుండి 1.45 వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉంటుందని, కావున అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని అన్నారు. పరీక్ష ఆబ్జెక్టివ్ టైప్ లో ఉంటుందని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాల మేరకు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఈ పరీక్షలు నిర్వహించ బడతాయని అన్నారు. గ్రూప్– 1 పరీక్షల నిర్వహణ కు తిరుపతి పట్టణ, రూరల్ పరిధిలో 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని 9,377 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, 16 మంది లైజన్ ఆఫీసర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్ ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు (ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి కార్డ్, మొదలైనవి) తీసుకు రావాలని, గర్భిణీలకు, విభిన్న ప్రతిభావంతులైన అంధులకు గ్రౌండ్ ఫ్లోర్ నందు పరీక్ష రాసేలా ఏర్పాటు చేశామని, పరీక్ష కేంద్రాల వద్ద తగినంత పోలీస్ బందోబస్తు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు లో ఉంటుందన్నారు. జిల్లాలో జరగబోయే ఏపిపిఎస్సి గ్రూప్ 1 పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు ఏదేని సమాచారం కొరకు కంట్రోల్ రూం నంబర్లను 9000665565, 9676928804 ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని, పరీక్ష మొదలైన దగ్గర్నుంచి పూర్తయ్యే వరకు పరీక్ష కేంద్రాల నుంచి అభ్యర్థులు బయటకు వెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీరు, ఓఆర్ఎస్ మెడికల్ కిట్ తో పాటు మెడికల్ క్యాంపు ఏర్పాటుతో అన్ని రకాల చర్యలు చేపట్టామని తెలిపారు.



## తిరుపతి జిల్లా జేసీ ధ్యానచంద్రకు ఘన స్వాగతం

**తిరుపతి ప్రతినిధి మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్‌గా శనివారం హెచ్.ఎం ధ్యానచంద్ర జిల్లా కలెక్టరేట్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన్ని అధికార రెవెన్యూ యంత్రాంగం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఎస్డిసి భాస్కర్ నాయుడు, ఆర్డీఓ సూళ్లూరుపేట చంద్రముని పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఎ.ఓ నరసింహా రావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వైయస్సార్ చేయూతతో మహిళలకు ఉపాధి

**- నాలుగో విడత 3,648 మంది మహిళలకు రూ.6 కోట్ల 84 లక్షల చెక్కులు పంపిణీ**
**- జగన్ చెప్పారంటే.. చేస్తారంతే -ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్**
**- చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేశారు - పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి**




**కోట, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైయస్సార్ చేయూత పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల మహిళలకు ఉపాధి లభిస్తోందని ఎమ్మెల్సీ ,గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నాలుగో విడత వైయస్సార్ చేయూత సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేరిగ మురళీధర్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా మహిళా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రజల స్థితి గతులు మార్చి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ప్రధానంగా ఇల్లాలే ఇంటికి వెలుగు అనే నానుడిని నిజం చేస్తూ మహిళల పేరిట పథకాలు రూపకల్పన చేసి సంక్షేమ నిధులు వారి ఖాతాల్లోనే జమ చేస్తున్నారన్నారు.

కోట మండలంలో 3,648 మంది మహిళలకు వైయస్సార్ చేయూత నాలుగో విడత క్రింద 6 కోట్ల 84 లక్షల నిధులు విడుదలైందన్నారు. ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు సక్రమంగా కొనసాగాలంటే మరలా వైయస్సార్సీపీని తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు పచ్చి అబద్దాలకోరని.. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిజం అన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలను చూడకుండా అన్ని వర్గాలకు సమన్యాయం చేశారని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో పచ్చ నాయకులకే పింఛన్లు, పథకాలు అందాయని పేర్కొన్నారు. చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేశారని మండిపడ్డారు. మండలంలోని మహిళలకు వైయస్సార్ చేయూత చెక్కును పంపిణీ చేశారు. అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళలతో కలసి క్షీరాభిషేకం చేశారు. జై జగన్, జై జై జగన్, థాంక్యూ సీఎం సార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, ఎంపీపీ దాసరి అంజమ్మ, జడ్పిటిసి దాసరి కోటయ్య, వైసిపి సీనియర్ నాయకులు యరటపల్లి మధుసూదన్ రెడ్డి ,దువ్వూరు రమణారెడ్డి ,చెంచు రాఘవరెడ్డి, శ్రీరామ్ గురు స్వామి, యువ నాయకులు చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి ,దేవా రెడ్డి నాగూర్ రెడ్డి, సిద్దవరం సొసైటీ అధ్యక్షులు పాదర్తి రాధాకృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్, ఎంపీటీసీ షేక్ మొబీన్, నరమాల వెంకట రమణయ్య, సుధా రెడ్డి , ఎన్నమాల వెంకటాద్రి, టింకర్ రవి, జగదీష్, మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సును ఢీకొన్న లారీ.. తప్పిన ప్రమాదం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ బస్సును వెనక నుండి లారీ ఢీకొనగా ఓ మహిళకు స్వల్పగాయం కాగా,పెను ప్రమాదం తప్పిన సంఘటన చిట్టమూరు మండలం బయ్యావారి కండ్రిగ వద్ద శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు నాయుడు పేట నుండి మల్లాంకు వెళ్తున్న వాకాడు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బయ్యావారి కండ్రిక స్టాపింగ్ వద్ద ఆపి ప్రయాణికులు దిగుతున్న సమయంలో అదే మార్గంలో వస్తున్న సూళ్లూరుపేటకు చెందిన లారీ వెనక నుండి ఆగి ఉన్న బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు అద్దాలు పగిలిపోగా,వెనక భాగం పాక్షికంగా దెబ్బతింది. బస్సులో ప్రయాణిస్తున్న ఒక మహిళకు స్వల్ప కాయం కాగా 108 సాయంతో మల్లాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ నిద్ర మత్తే ప్రమాదానికి కారణమని, ఆగి ఉన్న బస్సును వేగంగా ఢీ కొట్టుంటే ప్రమాద తీవ్రత పెరిగేదని, నిదానంగా ఢీకొనడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. దీనిపై స్థానిక పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, లారీని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు కూడా తెలిపారు.





# నిరుపేదల సొంతింటి కల సాకారం

**- ప్రతి పంచాయతీలో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత**
**- మా నుంచి మేలు జరిగిందనిపిస్తేనే.. మీ ఓటుతో ఆశీర్వదించండి..**
**- తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలంలోని పంచాయతీల్లో తుడా ఛైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పర్యటించారు. శనివారం తిరుచానూరు, ముళ్ళపూడి, పాడిపేట, పేరూరు, చెర్లోపల్లి, చిగురువాడ, అవిలాల పంచాయతీల్లో లబ్ధిదారులకు స్వయంగా రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం లభించింది. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగనన్న నిరుపేదలకు ఏ కష్టం రాకుండా సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టా రన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరూ కలగనే సొంతింటి కలను కూడా సాకారం చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 30 లక్షల మందికి లబ్ధిదారులకు ఇంటి స్థలం పట్టా అందజేశారన్నారు. ఒక్క పట్టాలతోనే ఆగిపోలేదు.. ఇంటి నిర్మాణానికి రుణ సదుపాయాన్ని కల్పించారని తెలిపారు. అంతే కాకుండా నేడు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చారన్నారు. ఇంతగా నిరుపేద ప్రజలకు కష్టం దరిచేరకుండా చూసుకునే ముఖ్యమంత్రి ఎవరూ లేరన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇంతలా ప్రజలకు సేవ చేసిన సందర్భాలు లేవని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలు మంజూరుకు గతంలో జన్మభూమి కమిటీలను ప్రసన్నం చేసుకోవాల్సిన దుస్థితి ఉండేదన్నారు. కానీ నేడు కులం, మతం, వర్గం వ్యత్యాసం లేకుండా, ఎటువంటి మధ్య వర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని తెలియజేశారు. రాష్ట్రంలో అత్యధికంగా చంద్రగిరి నియోజకవర్గంలో 12 వేల మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందజేసినట్లు వెల్లడించారు. సుపరిపాలన అందించే సీఎం జగన్ ను మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా నియోజకవర్గ ప్రజలను కుటుంబ సభ్యుల్లా భావించి ప్రజా సేవ చేశారని కొనియాడారు. నిరుపేద మహిళలకు చేయిత, ఆసరా పథకాల ద్వారా లబ్ధిని అందజేశారు. అంతే కాకుండా అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన అంటూ అనేక పథకాలను అమలు చేశారన్నారు. మా నుంచి మేలు జరిగిందనిపిస్తేనే.. మీ ఓటుతో ఆశీర్వ దించండి.. అని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ పత్రాలు అందుకున్న ప్రజలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పేద ప్రజలకు అండగా నిలిచిన ప్రభుత్వాన్ని తప్పక గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. మా ఎమ్మెల్యే తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అఖండ మెజారిటీతో విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోద, జెడ్పీటీసీ రత్నమ్మ, సింగిల్ విండో ఛైర్మెన్ హేమాద్రి రెడ్డి, ఆయా పంచాయతీల సర్పంచ్ లు రామచంద్రా రెడ్డి, సురేష్ రెడ్డి, ధనమునిరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, దామినేటి కేశవులు, వెంకటరమణ, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## 44వ డివిజన్ అధ్యక్షుడిగా సాయిదేవ్ యాదవ్ నియామకం



**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగర 44వ డివిజన్ అధ్యక్షులుగా జనసేన పార్టీ యువ నాయకుడు సాయి దేవ్ యాదవ్ నియమితులయ్యారు. పార్టీలో మొదట నుంచి పనిచేస్తూ పనిచేస్తూ టౌన్ కమిటీలో కూడా టౌన్ సెక్రెటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి డివిజన్ అధ్యక్షుల జాబితాను విడుదల చేశారు.

## డాక్టర్ విజయకు ఘన నివాళి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి కొత్తపేటకు చెందిన డాక్టర్ సిద్దయ్య సతీమణి డాక్టర్ విజయ శనివారం మృతి చెందడంతో ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఘనంగా ఆమెకు నివాళులర్పించారు. శనివారం ఉదయం చంద్రగిరి చేరుకున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. చంద్రగిరి పట్టణంలో ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించిన డాక్టర్ విజయ మరణం ప్రజలకు తీరని లోటు అని హర్షిత్ రెడ్డి వెల్లడించారు.

## చిన్న, సన్నకారు రైతుల ఆర్థిక అభివృద్ధే ధ్యేయం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** చిన్న సన్నకారు రైతుల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా ప్రకృతి వ్యవసాయ శాఖ పనిచేస్తున్నదని ఆ శాఖ డిపిఎం షణ్ముగం అన్నారు. శనివారం ప్రకృతి వ్యవసాయశాఖ గుంటూరు కార్యాలయం నుంచి సీనియర్ అధికారి, మోడల్ మండల టీం లీడర్ రాము మండలంలోని ఒడ్డు కాలువ, కుప్పం బాదూరు, టీవీ సఫర్లలతో పాటు పలు గ్రామాలలో రైతులు, కేడర్స్ సాగుచేసిన ఏటీఎం, ఏ గ్రేడ్ , సూర్య మండలం తో పాటు పలు రకాల పంటలను శనివారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ క్రమంలోనే మోడల్ మండల టీం లీడర్ రాము రైతులు, కేడర్ల నుంచి పంటల సాగు చేయు విధానం, పంటలకు అయ్యే ఖర్చులు దిగుబడులపై ఆరా తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో తక్కువ పెట్టుబడి అధిక దిగుబడులను ఆశించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. చిన్న, సన్న కారు రైతులు తమ పొలాలలో వివిధ రకాల మోడల్స్ సాగు చేయడం ద్వారా నిత్యం ఆర్థికంగా ఇబ్బందులు ఉండవని గుర్తు చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం పట్టాభి రెడ్డి, సిబ్బంది విమల, రంగయ్య, సుజాత, మేఘన, లాలమ్మ, ధనంజయ, రామయ్య, సుబ్రహ్మణ్యం రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జీడి నెల్లూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కృపాలక్ష్మి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కృపాలక్ష్మిని రాష్ట్ర వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి శనివారం ప్రకటించారు. ఇడుపులపాయలో జగన్మోహన్ రెడ్డి వైసీపీ అభ్యర్థులను ప్రకటించడంతో జాబితాలో కృపా లక్ష్మి పేరు కరారు కావడంతో నియోజకవర్గంలోని పలువురు వైసీపీ నేతలు ఆదినారాయణ తెలిపారు.

## నాటు సారా, నల్ల బెల్లం స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఎస్పీ, పలమనేరు డిఎస్‌పి మహేశ్వర్‌రెడ్డి ఆదేశాలతో పలమనేరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ మోహన్ పర్యవేక్షణలో పంజాణి పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీనివాసులు వారి సిబ్బంది, పెద్దపంజాణి మండలంలో శనివారం నాటుసారాయి అక్రమ తయారీ నల్లబెల్లం అక్రమ నిల్వల గురించి ఖచ్చితమైన సమాచారంతో జరిపిన దాడులలో మండలంలోని రాయలపేట గ్రామ పంచాయతీ, చిలకపుతూరు గ్రామ సమీపాన నల్ల బెల్లం, 10 లీటర్ల నాటుసారాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో రాయలపేట గ్రామానికి చెందిన శ్రీరాములు కుమారుడు మల్లిఖార్జునకు పలమనేరు డి.ఎస్.పి మహేశ్వర్ రెడ్డి సెర్చ్ ప్రొసీడింగ్స్ ముద్దాయి మల్లికార్జునకి చూపించి తనిఖీ చేయగా సుమారు 1,53,750 రూపాయలు విలువ చేసే 3,075 కేజీలు నల్ల బెల్లం, సుమారు 3000 రూపాయలు విలువచేసే నాటు సారాయి స్వాధీనం చేసుకున్నట్లు పెద్దపంజాణి ఎస్ఐ తెలిపారు. ఈ కేసులో కేసులో పారిపోయిన ముద్దాయిల ఆచూకి గురించి నిఘా ఉంచామని, ఎవరైనా నాటుసారాయి అక్రమ రవాణా మరియు నల్లబెల్లం అక్రమ నిల్వలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పలమనేరు డిఎస్పి హెచ్చరించారు. నాటుసారా, నల్లబెల్లంను పట్టుకున్న పెద్దపంజాణి పోలీస్ స్టేషన్ ఎస్సై, సిబ్బందిని చిత్తూరు జిల్లా ఎస్పీ, పలమనేరు డి.ఎస్.పి అభినందించారు.

# అరణికి ప్రజలు బ్రహ్మరథం

- సింగాలగుంటలో ప్రజలు అడుగడుగునా నీరాజనం
- ఉమ్మడి అభ్యర్థి అరణి శ్రీనివాసులకు హరిప్రసాద్ అపూర్వ స్వాగతం



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి అరణి శ్రీనివాసులుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. శనివారం ఎన్నికల ప్రచారానికి ఉమ్మడి అభ్యర్థి అరణి శ్రీనివాసులు విచ్చేశారు. జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా పసుపులేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో సింగాలగుంటలోని ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. ఈ సందర్భంగా తిరుపతి అసెంబ్లీ అభ్యర్థి అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని అభివృద్ధి బాటలో పట్టించాలంటే తమను గెలిపించాలని అభ్యర్థించారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కాంక్షించి టీడీపీ, బీజేపీ లతో కలిసి రాష్ట్రంలో రాక్షస పాలన అంతానికి పూనుకున్నారన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ తమ ప్రార్టీ అధినేత ప్రజ సంక్షేమం కొన్ని మెట్లు తగ్గారన్నారు. ఉమ్మడి అభ్యర్థి విజయమే రాష్ట్రంలో ఆరాచక పాలనకు చరమగీతం పాడుతుందన్నారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయమే తమకు శిరోధార్యం అన్నారు. అధినేత నిర్ణయించిన వ్యక్తిని తిరుపతి నుంచి గెలిపించి కానుకగా ఇస్తామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చందు, రాజేష్ యాదవ్, భాను, కృష్ణయ్య, ఆనంద్, కుమార్, దిలీప్ సుబ్రహ్మణ్యం, మధులత, దివ్య, శిరీష,లక్ష్మి, కోకిల, జయంతమ్మ, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## తొండవాడ జగనన్న కాలనీలో సబ్‌స్టేషన్ ప్రారంభం

- ప్రారంభించిన తుడా ఛైర్మన్ మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**ాడ పంచాయతీ పరిధిలో జగనన్న కాలనీలో సబ్ స్టేషన్‌ను తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. శనివారం ఈ కార్యక్రమం వేడుకగా



సాగింది. కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగనన్న నిరుపేదల సొంతింటి కల సాకారం చేయడంతో పాటు జగనన్న కాలనీల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు చొరవ తీసుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తొండవాడ జగనన్న కాలనీలో రూ.2.08 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. అంతే కాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా 24/7 విద్యుత్ ఉండేలా 5 మెగా వాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు కోసం నిరంతరం పరితపించే ప్రభుత్వాన్ని, సీఎం జగన్మోహన్ రెడ్డిని తిరిగి ఎన్నుకుని సంక్షేమాన్ని, అభివృద్ధిని కొనసాగించేలా కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మెన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, సర్పంచ్ మల్లం దీపికా రెడ్డి, పార్టీ చంద్రగిరి డివిజన్ అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఎఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తుడా ఛైర్మన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్సీ యండవల్లి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మాజీ ఎమ్మెల్సీ యండవల్లి శ్రీనివాసులు రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం తుమ్మలగుంట నివాసం వద్దకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీని మోహిత్ రెడ్డి సత్కరించారు. రెండు రోజుల క్రితం సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో యండవల్లి శ్రీనివాసులు రెడ్డి వైఎస్ఆర్సీపీలో చేరారు. చంద్రగిరి నియోజకవర్గంకు చెందిన వ్యక్తి కావడంతో మోహిత్‌రెడ్డిని కలిసి ఎన్నికల్లో పార్టీ, అభ్యర్థి విజయానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి



మోహిత్ రెడ్డి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఐదేళ్ల వైకాపా పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి

**సోమల, మేజర్ న్యూస్:** వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనలో నవరత్నాల పథకాల ద్వారా ప్రతి ఇంటికి కుల,మత పార్టీల కతీతంగా రూ.1 లక్ష నుంచి 10 లక్షల వరకు లబ్ది చేకూర్చడం జరిగిందని ఆ పార్టీ మండల కన్వీనర్ గంగాధరం రాయల్, ఎంపీపీ ఈశ్వరయ్య, జెట్పీటీసీ కుసుమ మోహన్, అన్నారు. శనివారం వైఎస్సార్ సీపీ పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్(ఎంపీ) అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రస్తుత సిట్టింగ్ ఎంపీ పీవీ మిథున్ రెడ్డిలకు మద్దతుగా రెండవ రోజు మండలంలోని సోమల, ఇరికిపెంట, నెల్లిమంద, కందూరు, తమ్మినాయని పల్లె, కామిరెడ్డిగారిపల్లె, వల్లిగట్ల పంచాయతీలలోని గ్రామాలలో మా "నమ్మకం నువ్వే జగన్- మేము నమ్ముతాం నిన్నే జగన్" కార్యక్రమంలో భాగంగా సర్పంచులు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో దాదాపు 500 ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...2019 ఎన్నికల హామీల్లో భాగంగా ప్రజలకు మెనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు పరిచిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో మండలంలో మునుపెన్నడూ కనివిని ఎరుగని రితీలో అభివృద్ధి ఈ ఐదేళ్ల పాలనలో జరిగిందన్నారు. జగనన్నకు మరోక్క అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డికి, ఎంపీగా మిథున్‌రెడ్డిలకు మన మండలం నుంచి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో వైఎ



స్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, జిల్లా యూత్ కార్యదర్శి కిరణ్ కుమార్, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా, సీనియర్ పార్టీ నేతలు వరదం వెంకట రమణ, పీఎల్ఆర్ రాజారెడ్డి, చింతల రవీంద్ర రెడ్డి, మల్లికార్జున రెడ్డి, నిరంజన్ రెడ్డి, రాజారెడ్డి, సీఆర్పీ రెడ్డి,ఆదం షరీఫ్, గండికోట రాజ, సూర్యనారాయణ రెడ్డి, పగడాల శివ, మెకానిక్ బాషా, సుబ్రహ్మణ్యం, బాల సుబ్రహ్మణ్యం, సుబ్బు యాదవ్, షావలి, సర్పంచులు రెడ్డప్ప, బాషా మసూద్, సురేంద్ర రెడ్డి,జయరాం, కొదండరాజు, నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ షేక్ బాషా, నియోజకవర్గ బిసీ సంఘం అధ్యక్షుడు నడిగడ్డ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో భాషా సంయుక్తరాష్ట్రాల పితామహుడు, ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆమరణ నిరాహార దీక్షచేసి అసువులు బాసిన మహనీయులు శ్రీపొట్టి శ్రీరాములు 123 జయంతి వేడుకలను నాయుడుపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నెల్లూరు జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కనమర్లపూడి సుబ్రహ్మణ్యం, నాయుడుపేట ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి సొల్లేటి చంద్రశేఖర్, కోశాధికారి మెంట మల్లికార్జున రావు, కమిటీ సభ్యులు సుంకు సుబ్బారావు, గాదంశెట్టి నాగరాజు,తాతా బలరాం, గూడూ రు కిషోర్, కిరణ్ కుమార్, సొల్లేటి మోహన్,మైనపల్లి చంద్రశేఖర్,మునగాల కృష్ణారావు, కంకిపాటి పాండురంగయ్య,శ్రీ వాసవి యువజన సమాఖ్య సభ్యులు గాదంశెట్టి సాగర్, యచ్చ నాగేంద్ర,బొడ్డు ఆంజనేయ ప్రసాద్, అయితా రాము, పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి కోట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు, యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పంపిణీ చేశారు. గ్రామంలో కృష్ణమూర్తి అనే కార్యకర్త అనారోగ్యంతో ఆసుపత్రి పాలవ్వడంతో అధికంగా వైద్య ఖర్చులు అయ్యాయి. దీంతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా రెండు లక్షల రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మంజూరు చేయించారు. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో కృష్ణమూర్తికి శనివారం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, పార్టీ కన్వీనర్ మస్తాన్, మాజీ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.



**మైక్ సెట్ పంపిణీ:** చంద్రగిరి కోట గ్రామంలో వినాయక స్వామి ఆలయానికి మైక్‌సెట్‌ను హర్షిత్ రెడ్డి పంపిణీ చేశారు. ఆధ్యాత్మిక భావాలు ప్రతి ఒక్కరులో పెంపొందించేందుకు ఆలయాలకు మైక్ సెట్‌లు పంపిణీ చేస్తున్నామన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వితరణతో ప్రతి ఆలయానికి మైక్ సెట్లు అందజేస్తున్నామని అన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర అవతరణకై పోరాడిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వాసవీ క్లబ్ నెంబర్ నంబూరి మహేష్ బాబు అంగడి వద్ద చలివేంద్ర కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం వాసవి క్లబ్ మరియు వాసవీ క్లబ్ వనిత చౌడే పల్లి వారి ఆధ్వర్యంలో మొదట పూజా కార్యక్రమం అందరూ జేజేలు పలకడం అందరికీ స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమానికి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ నాగలక్ష్మి వాసవి క్లబ్ వనితా క్లబ్ అధ్యక్షులు రామ కుమార్, ఉషా రాణి, కార్యదర్శులు శ్రీనాథ్ కోశాధికారులు లోకేష్ లలిత కుమారి, మెంబర్స్ పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వాకాడు ఆర్టీసీ డిపో మేనేజర్ మృతి

## - సంతాపం తెలిపిన డిపిటిఓ చెంగల్ రెడ్డి



తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్: ఏపీఎస్ఆర్టీసీ వాకాడు డిపో మేనేజర్ మధు శేఖర్ రెడ్డి అనారోగ్య కారణంగా స్థానిక స్విమ్స్ ఆస్పత్రి నందు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి (డిపిటిఓ) తిమ్మాడి చెంగల్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి పార్థీవదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. డిపిటిఓతో పాటు జిల్లా చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఎం.భాస్కర్, చీఫ్ మెకానికల్ ఇంజనీర్ నరసింహులు, వివిధ డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు,ఇతర సిబ్బంది సంతాపం తెలియజేశారు.

# మీ ఆశీర్వాదమే.... నా గెలుపునకు కొండంత అండ

## - మీ ఆడపడుచుగా మీ గ్రామానికి వచ్చా ఆదరించండి
## - ఇంటింటి ప్రచారంలో టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ



**దొరవారిసత్రం మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికలలో సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నెలవల విజయశ్రీని అధిష్టానం నిర్ణయించడంతో శనివారం దొరవారిసత్రం మండల పరిధిలోని తుంగమడుగు, బూదురు,తనియాలి, మొదలగు గ్రామాలలో మొదటి రోజుగా దొరవారిసత్రం మండల పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో విజయశ్రీ కి ప్రజలు నీరాజనం పలికారు అనంతరం అభ్యర్థి విజయ శ్రీ మాట్లాడుతూ. మీ గ్రామానికి వచ్చా మీ ఆశీర్వాదమే నా గెలుపుకు కొండంత అండ అంటూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ తెలుగు దేశ ప్రభుత్వం అమలు చేయునున్న అభివృద్ధి పథకాల గురించి కరపత్రాలను అందిస్తూ గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం దొరవారిసత్రం మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ,



వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రం రావణకాష్టంగా మారింది ఏ గ్రామంలో చూసిన ఏమున్నది అంటూ కనీసం వీధుల్లో పిడుగులు మట్టి కూడా వేసిన దాఖలు లేదు. గ్రామాల్లో అభివృద్ధి శూన్యం, వైసిపి ప్రభుత్వం అభివృద్ధి మరిచి ఇసుక మాఫియా, గ్రావుల్ మాఫియా, లిక్కర్ మాఫియా, అలాంటి స్మగ్గిలింగ్ ఎక్కువ అయినయే కానీ, ప్రజలు అభివృద్ధికి పనికొచ్చే పనులను మాత్రం చేయలేదని మండిపడ్డాడు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి నిలవల విజయశ్రీ గెలిపించుకొని చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రి చేసుకొని మన సూళ్లూరుపేట నియోజకవర్గంనీ అభివృద్ధి బాటలో నడిపించుకుందాం అంటూ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సంచి విజయ్ బూదురు సర్పంచి చంగయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోను జకరయ్య, మాజీ జడ్పిటిసి ఇట్లగుంట రత్నయ్య మాజీ ఎంపీటీసీ ఉదయ్, జిల్లా నాయకులు దార్ల రాజేంద్ర, నాయకులు సుధాకర్ రెడ్డి, మహిళ నాయకులు ప్రమీల, సుజాత, భవాని, కన్నెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గళం సభకు తరలిరావాలి: జనసేన

**గూడూరు, మేజర్ న్యూస్:** వైసీపీ పాలనలో ఇబ్బందులు పడ్డ అన్ని వర్గాల ప్రజలు చిలకలూరిపేటలో జరిగే ప్రజా గళం సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా జన సేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్ర శేఖర్ రావు కోరారు. గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట సమీపంలోని బోప్పూడి వద్ద జనసేన్, బీజేపీ, టీడీపీల ఆధ్వర్యంలో జరిగే సభలో అన్ని వర్గాల ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న ప్రజా వ్యతిరేకతను తెలియచేయడం జరుగుతుందని, ఈ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోది రాష్ట్ర భవితకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. 2014 ఎన్నికల్లో విజయం సాధించిన మూడు పార్టీల కాంబినేషన్ 2024 ఎన్నికల్లో పునరావృతం కావడం ఖాయమన్నారు. ప్రజా గళం సభను విజయవంతం చేసేందుకు జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పిఓసీ మోహన్, నాయకులు ఇంద్రవర్ధన్, అవినాష్, సనత్, రాజశేఖర్, పెంచలయ్య, మురళి, సాయి, శివ, వసంత్, శంకర్, సన్ని తదితరులు పాల్గొన్నారు.






# వైకాపా నాయకులు సంబరాలు

**డక్కిలి మేజర్‌న్యూస్ :** వెంకటగిరి అసెంబ్లీ వైకాపా అభ్యర్థిగా నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి పేరు ఖరారు కావడంతో డక్కిలిలో వైకాపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణా సంచి కాల్చి మిఠాయిలు పంచారు. అనంతరం స్థానిక గుడిలో వినాయకునికి పూజలు చేసి కొబ్బరికాయలను కొట్టారు. ఈ సందర్భంగా జెఎస్‌సి మండల ఇన్చార్జి చింతల శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి వైకాపా అసెంబ్లీ సీటును రామ్ కుమార్ రెడ్డికి ఇచ్చినందువలన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మండలంలో గత శాసనసభ ఫలితాలను మరల రిపీట్ చేసి రామన్న గెలుపును జగనన్నకు కానుకగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల ప్రెసిడెంట్ జగన్మోహన్ రెడ్డి, నర్రావుల వేణుగోపాల్ నాయుడు, దువ్వూరు రవీంద్ర రెడ్డి, కోళ్ళపూడి వేణుగోపాల్, ఎమ్మెల్ నారాయణ రెడ్డి, నావురు. కోటేశ్వరరావు, రాపూరు చిరంజీవి, సామాధి. చెంచయ్య, మామిడి శ్రీనివాసులు, శ్రీహరి రెడ్డి, సర్వేపల్లి రత్నయ్య, నాగభూషణం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలు చిన్నతనం నుంచే ప్రోత్సహించాలి : డాక్టర్ ఆర్‌వి కుమార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు విద్యుత్‌తో పాటు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను చిన్నతనం నుంచే అభ్యసించేలా వారిని ప్రోత్సహించాలని స్విమ్స్ ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్ అన్నారు. భారతీయ విద్యా భవన్ శ్రీవెంకటేశ్వర విద్యాలయాలో యూకేజీ విద్యార్థుల స్నాతకోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ విద్యాభవన్స్ సంచాలకులు, డాక్టర్ ఎం సత్యనారాయణ రాజు అధ్యక్షతన ప్రారంభం కాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్విమ్స్ ఉపకులపతి డాక్టర్ ఆర్‌వి కుమార్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ భారతీయ విద్యాభవన్స్ లో చదివిన విద్యార్థులు ఎంతోమంది ప్రపంచవ్యాప్తంగా ఉన్నత విద్యలను అభ్యసించి ఉన్నతపదవులను ఉండడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందని చెబుతూ చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్విమ్స్ ఉపకులపతి డాక్టర్ ఆర్‌వి కుమార్ విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. భారతీయ విద్యాభవన్స్ విద్యార్థులకు సమర్థవంతమైన విద్యతోపాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్నతనంనుండే అభ్యసించేలా ప్రోత్సహిస్తోంద న్నారు. ప్రతిఒక్కరిలో ఏదో ఒకరకమైన ప్రతిభ ఉంటుందని దాన్ని గుర్తించి వారిని ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారివంతు కృషినందించాలన్నారు. అనంతరం



పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ.వాణిశ్రీ విద్యార్థినీ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు స్నాతకోత్సవ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు తమ అనుభవాలను, అభిప్రాయాలను తెలియజేశారు. విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన వారిని యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యాభవన్ కమిటీ సభ్యులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉప ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎన్నికల కోడ్ ప్రారంభం.. తిరుపతిలో రాజీవ్ గాంధీ విగ్రహానికి ముసుగు...

### శ్రీ లక్ష్మీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి

## వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**సోమల, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆవుల పల్లె గ్రామంలో వెలసిన అతి పురాతన దేవాలయం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 16వ తేదీ శనివారం అంకురార్పణతో ప్రారంభమై 26వ తేదీ శయనోత్సవంతో ముగియనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. 17వ తేదీ ఆదివారం ఉదయం అభిషేకం, ధ్వజారోహణం, సాయంత్రం సూర్య ప్రభ వాహనం, 18వ తేదీ సోమవారం ఉదయం అభిషేకం ప్రాతఃకాల ఉత్సవం సాయంత్రం హనుమంత వాహనం. 19వ తేదీ మంగళవారం ఉదయం అభిషేకం సాయంత్రం సింహ వాహనం. 20వ తేదీ బుధవారం అభిషేకం శేష వాహనం. 21వ తేదీ గురువారం అభిషేకం, మోహిని ఉత్సవం, గజవాహనం. 22వ తేదీ శుక్రవారం ఉదయం అభిషేకం, సాయంత్రం కళ్యాణోత్సవం, గరుడసేవ. 23వ తేదీ శనివారం ఉదయం అభిషేకం అనంతరం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు బ్రహ్మ రథోత్సవం. 24వ తేదీ ఉదయం అభిషేకం అశ్వ వాహనం ఫార్వేట ఉత్సవం డోపు తిరుణాల. 25వ తేదీ సోమవారం చక్రస్నానం రాత్రి హంస వాహనం ధ్వజా అవరోహణం. 26వ తేదీ మంగళవారం ఉదయం అభిషేకం సాయంత్రం శయనోత్సవం తో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు ఆలయ అర్చకులు గోపి తెలిపారు.





## తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ధ్యానచంద్ర

**తిరుపతిప్రతినిధి మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గా నేటి శనివారం ధ్యానచంద్ర హెచ్.ఎం జిల్లా కలెక్టరేట్ నందు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఎస్డిసి భాస్కర్ నాయుడు, ఆర్డీఓ సూళ్లూరుపేట చంద్రముని పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఎ.ఓ నరసింహ రావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు నూతన జెసి కి శుభాకాంక్షలు తెలిపారు.

## వసతి, శ్రీవారి దర్శనానికి సిఫారస్సు లేఖలు స్వీకరించబడవు

**తిరుమల, మేజర్‌న్యూస్:** స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు నిబంధనల ప్రకారం శ్రీవారి దర్శనం, వసతి.లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయం మేరకు శనివారం నుండి తిరుమలలో వసతి, శ్రీవారి దర్శనానికి సిఫారసు లేఖలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు, వారి కుటుంబ సభ్యులకు నిర్దేశించిన విధివిధానాల మేరకు దర్శనం, వసతి కల్పిస్తారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఏ రకమైన వసతి, దర్శనాలకు కూడా సిఫారసు లేఖలు స్వీకరించబడవు. కావున భక్తులు, విఐపిలు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.





## అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు తనిఖీ చేసిన ఎస్పీ

### - రాష్ట్రానికి ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు : ఎస్పీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అంతర్రాష్ట్ర సరిహద్దులలో ఏర్పాటుచేసిన చెక్పోస్టుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ సూచించారు. శనివారం తిరుపతి జిల్లా సరిహద్దు రాష్ట్రాల మార్గాల వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్టులను ఎస్పీ తనిఖీ చేసి సిబ్బంది పని తీరుపై సమీక్షించారు. ప్రస్తుతం సిబ్బందికి అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల గురించి తెలుసుకుని, ఇంకా అవసరమైన వాటిని సమకూర్చాలని సెబ్ అదనపు ఎస్పీ రాజేంద్రకి సూచించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులతో ముచ్చటించి, ప్రస్తుతం వారు అమలు చేస్తున్న ప్రణాళికను తెలుసుకొని, ఇంకా మెరుగైన తనిఖీల కోసం పాటించవలసిన సూచనలు, సలహాలను సిబ్బందికి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో పక్క రాష్ట్రం నుండి జిల్లాలోకి అక్రమంగా వచ్చే అవకాశం ఉన్నందున పటిష్ట చర్యలు తీసుకుంటూ స్వీయ రక్షణ చర్యలు పాటిస్తూ, 24/7 అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని తనిఖీలు చేయాలన్నారు. అలాగే ఇసుక, మద్యం, తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. చెక్ పోస్టుల వద్ద సీజ్ చేసిన అక్రమ రవాణా వివరాల ఆధారంగా ఎన్నికల సంఘం వారు జిల్లా పోలీసుల పనితీరును లెక్కిస్తారు, కాబట్టి మరింత సమర్థవంతంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేంద్ర సెబ్, డీఎస్పీలు భాస్కర్ రెడ్డి ఎస్బి, శ్రీనివాస రావు పుత్తూరు, ట్రైనీ డివిస్పి సింధుప్రియ, ఎస్బి సిఐ శ్రీనివాసులు, సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా కమిషన్ చైర్పర్సన్‌గా గజ్జల వెంకటలక్ష్మి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్పర్సన్‌గా గజ్జల వెంకటలక్ష్మి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గజ్జల వెంకటలక్ష్మి ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలుగా కొన సాగుతూ దానికి రాజీనామా చేసి మహిళా కమిషన్ చట్టం- 1998 సనరించబడిన ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చట్టం యాక్ట్ 9 ఆఫ్ 2023 ప్రకారము మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టా రు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకట



లక్ష్మి మాట్లాడుతూ మహిళా సాధికారతకు, మహిళల భద్రతకు, మహి ళాభ్యున్నతికి కృషి చేస్తానన్నారు ప్రభుత్వం మహిళల కోసం చేపడు తున్న కార్యక్రమాల అమలుకు అవిరళ కృషి సల్పుతానని తెలుపుతూ, ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ వసుంధర, ఇతర ప్రముఖులు, మహిళా కమిషన్ సెక్రటరీ డి. శ్రీలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు ఎకరాల చెరుకుతోట దగ్ధం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆళ్లమడుగు గ్రామానికి చెందిన గోవిందమ్మ చెరుకు తోట దగ్ధమైనట్లు వెదురుకుప్పం తహసిల్దార్ జయంతి కుమార్ కు సమాచారం అందించారు. బాధితురాలు కథనం మేరకు తమ గ్రామంలో సుమారు రెండు ఎకరాలపైగా చెరుకు తోట ఉందని, చెరుకు తోటకు పై భాగంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అడవికి నిప్పు పెట్టడంతో మంటలు వ్యాపించి చెరుకు తోట పై పడడంతో చేరుకుతోట దగ్ధమైందన్నారు. సమాచారం మేరకు వీఆర్వోలు హేమాద్రి రెడ్డి, సాంబశివారెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. సుమారు ఒక ఎకరా పంట నష్టం జరిగిందని నివేదికలను తహసిల్దార్ కు అందజేశారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# ఒకసారి అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

**- తెలుగుదేశం పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ థామస్**



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ఒకసారి అవకాశమిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేస్తామని గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. కార్వేటినగరం మేజర్ పంచాయితీ గాజుల కండ్రిగ, సుద్దుగుంట, చింత తోపు, చిన్న దళితవాడ, పెద్ద దళిత గ్రామంలో మీ ఇంటికి మీ థామస్, బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆయన శనివారం నిర్వహిం చారు. కరపత్రాలు సందర్భంగా ఆయనకు ప్రతి ఇంటికి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలు గుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ సమస్య తీరు తాయన్నారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగు తుందన్నారు. మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, విద్యా ర్థులకు ప్రతి ఏడాది 15000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య లన్నిటిని తీరుస్తామన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రాజధాని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఉద్యోగ కల్పన వంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. చెరకు రైతులందరినీ ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్, రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి జనార్దన్ రాజు, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు, ఎస్సీ సెల్ నాయకుడు దామోదరం, నిధి గుండయ్య, వాసుదేవ రెడ్డి, కృష్ణంరాజు, పద్మనాభం ముత్యాలరావు, మాజీ డిఎల్ డిపి చైర్మన్ తిరుమలనాద్, రమేష్, గుండయ్య, నరసింహులు, మురళి, రవి, టౌన్ అధ్యక్షుడు జగన్నాథం, హేమంత్ రెడ్డి అన్నమలై రవియాదవ్ సందాని దోమల దామోదరం జనసేన పార్టీ నాయకులు, బిజెపి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుకు సన్మానం

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడును శనివారం టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి మాచర్ల రోశయ్య తిరుపతి పార్లమెంటరీ అధికార ప్రతినిధి డా,.ఎస్ నాగరాజు సత్యవేడు బీసీ నాయకులు ఎన్ జయరాంశెట్టి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థి కోనేటి ఆదిమూలం విజయానికి కృషి చేయాలని నాయకులకు సూచించారు.తెలుగుదేశం పార్టీ అధిష్ఠాన నిర్ణయమే శిరోధార్యమని రాష్ట్ర లీగల్ సెల్, కార్యదర్శి మాచర్ల రోశయ్య తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డా. ఎస్ నాగరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, సత్యవేడు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా ప్రకటించిన కోనేటి ఆదిమూలం గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయనకు తెలిపారు.

## వాకాడులో వైకాపా సంబరాలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షుడు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి వెంకటగిరి అసెంబ్లీ వైకాపా టికెట్ ఖరారు కావడంతో శనివారం ఆయన స్వగ్రామైన వాకాడులో వైకాపా నాయకులు,వాకాడు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు, నేదురుమల్లి అభిమానులు సంబరాలు జరుపు కొన్నారు తమ సంతోషాన్ని బాణా సంచా కాల్చి, అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. తమ నాయకుడు ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన విజయం కోసం వాకాడు లోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్నట్లు పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.



## నూతన వార్డు కమిటీలు నియమం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తిరుపతి నగర పరిధిలోని వార్డులకు నూతన కమిటీలు నియమించినట్లు జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి తెలిపారు. టిడిపి, బిజెపి పార్టీ శ్రేణులను కలుపుకొని ప్రజల్లోకి వెళ్లాలని, తిరుపతి జనసేన అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషిచేసి జనసేన జెండాను తిరుపతిలో ఎగరవేయాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషితోనే విజయం వరిస్తుందని ఆ దశగా నూతన వార్డు కమిటీలు అధ్యక్షులు ముందుకెళ్లాలని నగర అధ్యక్షుడు రాజారెడ్డి సూచించారు.



## మాజీ ఎంపీపీని కలిసిన రూరల్ మండల టీడీపీ నాయకులు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని వివిధ పంచాయతీల పర్యటనలో భాగంగా చిత్తూరు రూరల్ మండలానికి చెందిన మాజీ ఎంపీపీ జయచంద్రనాయుడు వారి స్వగృహానికి వెళ్లి రూరల్ మండల నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బిజెపిల ఉమ్మడి అభ్యర్థిగా గురజాల జగన్ మోహన్‌ను మనం అందరూ కలిసి కట్టుగా పనిచేసి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుజాల జగన్‌మోహన్ సతీమణి ప్రతిమ, చిత్తూరు పార్లమెంటరీ తెలుగు మహిళ అధ్యక్షురాలు కార్లాల అరుణ, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, రూరల్ మండలం అధ్యక్షులు శశికర్ బాబు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

**- వైద్యాధికారులు ఉన్న విధుల నిర్వహణలో నిర్లక్ష్యం**
**- గ్రామాల తాగునీటి సమస్య సత్వరమే పరిష్కరించండి**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా కొనసాగింది. శనివారం పెనుమూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటగా వ్యవసాయ శాఖ ద్వారా పంట నమోదు సర్వే మండలంలో 11 హెక్టర్లను పంట నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అన్నారు. అదేవిధంగా మండల వైద్య ఆరోగ్యశాఖ పై చర్చించడంతో పెనుమూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంగా 50 పడకల ఆసుపత్రిని తీసుకురావడం జరిగిందని, అయితే వైద్య శాఖలో వైద్యాధికారులు నిండు ఉన్న సకాలంలో రోగులకు వైద్యశాల అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఎంపీటీసీలు సర్పంచులు సమావేశ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం వెలుగు శాఖపై చర్చించారు ఈ సందర్భంగా ఏపీఎం హరికృష్ణ మాట్లాడుతూ మనలో నాలుగో విడత ఆసరా పథకం కింద 894 గ్రూపులకు మూడు కోట్ల 68 లక్షల రూపాయల ఆసరా నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే పెనుమూరు మండలంలో మహిళా మార్ట్ ద్వారా 27 లక్షల రూపాయలతో ప్రారంభించిన మహిళా మార్ట్ నేడు మూడు కోట్ల వరకు వ్యాపారం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే మండలంలోని ప్రతి డ్వాక్రా సంఘ మహిళలు మహిళా మాట ద్వారా అందిస్తు సరసమైన ధరలకు నిత్యవసరకులను కొనుగోలు చేసి మహిళా అభివృద్ధికి మరింత సహకరించాలని ఆయన కోరారు. ఆంధ్ర ఉపాధి హామీ శాఖపై చర్చించడం తో మండలంలోని పెనుమూరు పంచాయతీలో చార్వగానిపల్లి పంచాయతీ విలీనం చేయడం ద్వారా పంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ పనుల జాబ్ కార్డులను, ఉపాధి హామీ బిల్లు మంజూరులో ఆన్లైన్లో కనబడడం లేదని, పెనుమూరు పంచాయతీలో విలీనం చేయడంతో ఆ పంచాయతీలో చేసిన ఉపాధి హామీ పనులు



ఇండ్ల నిర్మాణ పనులు లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయమై ఏపీవో పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మండలంలో జగనన్న కాలనీ లేఔట్లకు రెవెన్యూ శాఖ నుండి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని హాలో లబ్దిదారుల అధికారులు తీసుకురావడం జరిగింది. పెనుమూరు లోని ఎన్టీఆర్ కాలనీలో జగనన్న ఇండ్ల నిర్మాణం పథకం కింద లబ్దిదారులకు పట్టాలను మంజూరు చేసిందని అయితే పెనుమూరు వీఆర్వో ఆ స్థలం ప్రభుత్వ స్థలమని ఇక్కడ ఎలాంటి లేఔట్ వేయలేదని ఎక్కడ నిర్మాణం పనులు చేపట్టకూడదంటూ దౌర్జన్యం పాల్పడుతున్నారని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై తాసిల్దార్ సుభద్ర తో చర్చించి లబ్దలకు న్యాయం చేస్తామని ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి అన్నారు. అనంతరం సింగల్ విండో అధ్యక్షుడు గోవిందరెడ్డి మాట్లాడుతూ జగనన్న కాలనీ లేఔట్ కాంట్రాక్టర్ లబ్దిదారులు చేపట్టడం జరిగిందని అయితే ఇంతవరకు ఒక్క రూపాయి కూడా మంజూరు కాకపోవడంతో ఆ లేఔట్ లో 10 ప్లాట్లు మాకు ఇస్తే మేము ఆ ప్లాట్లు స్థలాలు నమ్ముకుని మా అప్పులు తీర్చుకుంటామంటూ సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ప్రభుత్వ సలహాదారుడు జ్ఞానేందర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటి నుండి మండలంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. రాబోవు ఎన్నికల్లో జీడీ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కృపాలక్ష్మిని , ఎంపీ రెడ్డప్పను అమూల్యమైన ఓట్లతో మంచి మెజారిటీతో గెలిపించుకుని మరలా మన పెనుమూరు మండలం మరింత అభివృద్ధి చేపట్టే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లరావు, ఏఎంసి చైర్మన్ కమలాకర్ రెడ్డి, మండల శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు ఆర్కాట్ రాజీనామా



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ తెలిపారు. ప్రత్యేక హెూదా, విశాఖ ఉక్కు, కాపులకు న్యాయం చేస్తారనే ఉద్దేశంతో ఆ పార్టీల చేరడం జరిగిందని, అటువంటిది తెలంగాణ ఎన్నికలలో బిఆర్ఎస్ ఓడిపోవడంతో ఆంధ్రప్రదేశ్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులన్నీ పట్టించుకోకపోవడంతో నిరాశ చెంది ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణను త్వరలో తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## మేరుగను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల హర్షం

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 175 నియోజకవర్గాల్లో ఉన్నటువంటి అభ్యర్థుల జాబితాను శనివారం అభ్యర్థులను ప్రకటించారు. గూడూరు నియోజకవర్గపు వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా మేరిగ మురళీధర్ పేరును ప్రకటించడం, సందర్భముగా వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు గూడూరు నడిబొడ్డు గడియార స్తంభం వద్ద సంచాలు పేల్చడం జరిగింది కొండూరు సునీల్ రెడ్డి బొమ్మిడి శ్రీనివాసులు బూదూరు గురవయ్య, కాంద్ర నారాయణ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కొట్టు గోవర్ధన్, అన్నం మురళి, ముస్లిం మైనార్టీస్ సుభాన్ భాయ్. అజీజ్ భాయ, పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొనేటటువంటి వైఎస్ఆర్ పార్టీ నాయకులు సొంతం రెడ్డి, సురేష్ రెడ్డి, స్టేట్స్ సేవాదళ్ సెక్రెటరీ పూర్ణచంద్ర, రూపేష్ రెడ్డి, అల్తాఫ్, చింతల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## సేంద్రీయ ఎరువులనే వాడలి..

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** రైతులు పురుగు మందులు ఉపయోగించుకుండా, సేంద్రియ ఎరువులను వినియోగించాలని , తద్వారా ఆరోగ్యం బాగుంటుంది అని గూడూరు యోగా మాస్టర్ రాజా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
తన యోగా శిష్యుడైన తులసి రామ్, గూడూరు డివిజన్ లోని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సేంద్రీయ ఎరువులతో పాలకూర, తోటకూర, మరి కొన్ని రకాల ఆకుకూరలను చిల్లకూరు వినాయక గుడి దగ్గర ఏర్పాటు చేసిన కోకోలు గార్డెన్ లో పండించడం జరిగిందన్నారు. ఈ ఆరోగ్య కరమైన ఆకుకూరలు అందరికీ అందుబాటుధరలలో లభిస్తాయి అని, ప్రజలు వీటిని ఆహారం లో తీసుకోవడం ద్వారా ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు.. ఈ కార్యక్రమం లో యోగా శిక్షకులు నరసింహులు, భాస్కర్, వ్యాయామ క్రీడాకారుడు వెంకటేశ్వర్లు(బాబు )సల్మాన్,క్రీడాకారులు పాల్గొన్నారు.



# కలసికట్టుగా పని చేస్తాం.. కూటమి టిడిపి అభ్యర్థులను గెలిపించుకుంటాం

### - ప్రజాగళం సభను విజయవంతం చేద్దాం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రానున్న సాధారణ ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపిల కూటమికి చెందిన చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, చిత్తూరు లోక్సభ ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు ల విజయానికి అందరం కలిసికట్టుగా పని చేస్తాం..... కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని టిడిపి మండల అధ్యక్షుడు మేకల తిరుమల్ రెడ్డి అన్నారు. శనివారం రామచంద్రపురం మీడియా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు సంయుక్తంగా కార్యచరణ ఏర్పాటు చేసుకొని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని విజయానికి కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేసి, వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. అవినీతి, అరాచక పాలన సాగిస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన ఆంధ్రప్రదేశ్ నుండి తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. బిజెపి జిల్లా కార్యదర్శి కాయం.హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ చిలకలూరిపేటలో ఆదివారం నిర్వహించే ప్రజా గళం బహిరంగ సభను విజయవంతం చేయడానికి ప్రజలు తరలిరావాలని కోరారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. మండల జనసేన పార్టీ అధ్యక్షుడు హరి మాట్లాడుతూ చంద్రగిరి కోటపై తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని జెండా ఎగరవేయడం ఖాయమని, ఆయన గెలిపే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పని చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఈతమాకుల ఉమాపతి నాయుడు, కొట్టే నరసింహారెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, కోరా హరి ప్రసాద్, మండల బిజెపి అధ్యక్షుడు శంకర్ రెడ్డి, చండీశ్వర్ రెడ్డి, మునేయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌తో బ్యానర్లు తీసివేత



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ శనివారం ప్రకటించడంతో మండల వ్యాప్తంగా రాజకీయ నాయకులకు సంబంధించిన ఫ్లెక్సీలు బ్యానర్లు తొలగించబడ్డాయి . పట్టణంలో రాజకీయ నాయకులకు సంబంధించిన బ్యానర్లు, ఫ్లెక్సీలు, కటౌట్లు, అదేవిధంగా గోడ పత్రికలు ఎక్కడైనా ఉంటే వాటిని పూర్తిగా తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరంగా శిక్షలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుధాకర్ రావు సచివాలయ అధికారులు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ఎఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు పోలీస్ స్టేషన్‌లో శనివారం ఎఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి 56 వ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. శ్రీనివాసులు రెడ్డికి పుట్టినరోజు వాకాడు ఎస్ఐ పవన్ కుమార్, స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియ జేశారు ఈ సందర్భంగా ఎఎస్ఐ శ్రీనివాసులు కేక్ కోసి ఎస్ ఐ, సిబ్బందికి పంచారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, గోవర్ధన్, నాగరాజు, పవన్ కుమార్, సుమ పాల్గొన్నారు.

